క్లుప్తంగా

నేడు వాహనాల వేలం

కాటారం: మండల కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలను నేడు(బుధవారం) వేలం వేయనున్నట్లు కాటారం ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య తెలిపారు. పలు రకాల వాహనాలు వేలానికి ఉన్నాయని వేలంలో పాల్గొనే వారు 50శాతం సొమ్మును ముందస్తుగా డిపాజిట్ చేయాలని మిగితా సొమ్ము వాహనం దక్కించుకున్న తర్వాత చెల్లించాలని సూచించారు. తుక్కు వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గొనాలని ఎక్సైజ్ ఎస్సై పేర్కొన్నారు.

నేడు పుస్తకావిష్కరణ

భూపాలపల్లి అర్బన్: జయశంకర్ సరస్వతి సమితి ఆధ్వర్యంలో రుపొందించిన శ్రీ మహాసరస్వతి శతకం పుస్తక ఆవిష్కరణ నేడు (బుధవారం) ఆవిష్కరించనున్నట్లు సరస్వతి సమితి వ్యవస్థాపకుడు గడ్డం లక్ష్మయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌హౌజ్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ, తెలంగాణ తొలి సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిద్దారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



భూపాలపల్లి రూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి జిల్లా సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలగొండ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ పోరాట యోధులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషిచేసిన మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అడ్డగట్ల శ్రీధర్, గూట్ల తిరుపతి, నరసయ్య, ప్రసాద్, బొద్దుల శంకర్, విక్రమ్ సేన, తుమ్మ రమేశ్, సామల శ్రీనివాస్, శేఖర్ నాని, తదితరులు పాల్గొన్నారు.

అబాకస్‌లో విద్యార్థి ప్రతిభ




గణపురం: అలమా అబాకస్ వరల్డ్ వైడ్ కాంపిటీషన్ 2025లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పరీక్షల్లో చెల్పూరు కేటీపీపీ డీఏవీ స్కూల్‌కు చెందిన విద్యార్థి హితాన్స్ ప్రతిభ కనబర్చాడు. ఈ నెల 5న హైదరాబాద్‌లో నిర్వహించిన 5 నిమిషాల అబాకస్ పరీక్షల్లో 75 సమస్యలు పరిష్కరించి విజేత అయ్యాడు. దేశ, విదేశాల నుంచి పాల్గొన్న ఈ అంతర్జాతీయ అలమ అబాకస్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు అలమ అబాకస్ భూపాలపల్లి శిక్షకులు రాణి, వంశీ తెలిపారు. ఈ మేరకు నిర్వహకులు బహుమతిని ప్రదానం చేశారు.

కమిటీ ఎన్నిక



టేకుమట్ల: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ గ్రామ కమిటీని మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడి నిమ్మల స్వామి, ప్రధాన కార్యదర్శిగా మాదారపు ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా తుమ్మల నాగరాజు, మేకల మొగిళి, సహాయ కార్యదర్శిగా సరికొమ్ముల ప్రభాకర్, సంయుక్త కార్యదర్శిగా బూస శ్రీనివాస్, కోశాధికారిగా మాట్ల వెంకటేశ్, కార్యవర్గ సభ్యులుగా రాములు, తిప్పరవేని రాజయ్య, శెట్టి మొగిళి, వేమ వీరయ్య, రాం కుమారస్వామి, మచ్చ పోశాలును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆది రఘు, బొడ్డు సదానందం తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మండలం గోపాలపూర్‌లో..



చిట్యాల: మండలంలోని గోపాలపూర్ గ్రామంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా కొండా కృష్ణ, ఉపాధ్యక్షులుగా మాట్ల భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా గొవింద నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీరామ్ సదయ్యను నియమించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, పిట్ట సురేష్, రాజేందర్, మడికొండ రవీందర్ రావు, కాట్రెవుల కుమార్, దామెర రాజు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలకే పరిమితం

ప్రారంభించని రోడ్ల నిర్మాణాలు
- ఇబ్బందులు పడుతున్న రైతులు
- పట్టించుకోని పాలకులు

టేకుమట్ల: రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు మండలంలోని వెలిశాల–రాఘవాపూర్ రోడ్డు నిర్మాణం కోసం 2019లో రూ.2కోట్ల70 లక్షల సీఆర్‌ఆర్ నిధులను అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు. దీంతో గుంతలమయమైన రోడ్లతో నిత్యం రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే టేకుమట్ల, చిట్యాల ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి సుబ్బక్కపల్లికి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు 2020లో రూ.2కోట్ల సీఆర్‌ఆర్ నిధులను వెచ్చించి శంకుస్థాపన చేశారు. దాంతో కాంట్రాక్టర్ పనులను ప్రారంభించి కంకర పోసి వదిలేశారు. దీంతో అప్పటి నుంచి కంకరతో రైతులకు కష్టాలు ప్రారంభమయ్యాయి.

ఐదు సంవత్సరాలుగా నరకయాతన..

సుబ్బక్కపల్లి రైతుల పంట భూములు ఎక్కువగా టేకుమట్ల, చిట్యాల ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి సుబ్బక్కపల్లి రోడ్డు వెంటే ఉండడంతో నిత్యం రైతుల రాకపోకలు ఉంటాయి. గతంలో మట్టి రోడ్డు ఉండడంతో రైతుల కోరిక మేరకు నిధులు మంజూరు చేసిన పాలకులు రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించకపోవడంతో కాంట్రాక్టర్ మట్టిరోడ్డులో పనులు ప్రారంభించి కంకర పోశారు. కంకర పోసి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో చేపట్టకపోవడంతో నిత్యం రైతులు నరకయాతన అనుభవిస్తున్నారు. అలాగే వెలిశాల–రాఘవాపూర్ రోడ్డు వర్షాకాలంలో మరీ దారుణంగా ఉంటుంది. గుంతలు, మట్టి దిబ్బలతో రైతులు నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకులు రోడ్డు నిర్మాణాలను చేపట్టకపోవడంతో శిలాఫలకాలు ఎందుకు వేసినట్లు, రోడ్డు నిర్మాణాలు ఎందుకు మరిచినట్లు అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి రైతుల కష్టాలను తీర్చేందుకు రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని కోరుతున్నారు.



కంకర తేలిన సుబ్బక్కపల్లి-టేకుమట్ల రోడ్డు



సుబ్బక్కపల్లిలో ఏర్పాటు చేసిన శిలాఫలకం



వెలిశాలలో..

ఇబ్బంది పడుతున్నాం..



5సంవత్సరాల క్రితం రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్ రోడ్డులో కంకర పోసి వదిలేయడంతో కంకరతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కాడెడ్లు కంకర రోడ్డులో నరకం అనుభవిస్తున్నాయి. ఇదివరకు ఉన్న మట్టి రోడ్డే నయం. ఒక వర్షాకాలం మినహా ఏ ఇబ్బంది లేకుండా ఉండేది. ఇప్పుడు కంకరతో నిత్యం ఇబ్బంది పడుతున్నాం. అధికారులు, నాయకులు పట్టించుకుని రోడ్డు వేపించాలి.

– సుంకరి రాజు, రైతు సుబ్బక్కపల్లి

రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలి



నిత్యం పంట పొలాలకు వెళ్లే రైతుల కోసం గతంలో నిధులు మంజూరు చేసి శిలాఫలకాన్ని సైతం ఏర్పాటు చేశారు. కానీ రోడ్డు నిర్మాణంలో అధికారులు, పాలకులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలియడం లేదు. ఆరు సంవత్సరాల నుంచి రోడ్డు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నాం. అధికారులు, పాలకులు స్పందించి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి.

– బోయిని తిరుపతి, రైతు, వెలిశాల

వాహనదారులు పత్రాలు కలిగిఉండాలి

- సీఐ మల్లేశ్‌యాదవ్



బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తున్న పోలీసులు

రేగొండ: వాహనచట్టాలకు అనుగుణంగా వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలని చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని లింగాల క్రాస్ వద్ద సీఐ మల్లేశ్ యాదవ్ ఆధ్వర్యంలో రేగొండ, చిట్యాల పోలీసులు సంయుక్తంగా నాకబంది నిర్వహించి 15 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. లైసెన్స్, ఇన్సూరెన్స్‌తో పాటు వాహన పత్రాలు చట్ట నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ ఎస్సై సందీప్ కుమార్, చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అపరాల సాగుతో రైతులకు ఆదాయం



కంది పంటను పరిశీలిస్తున్న ఉమారెడ్డి, తదితరులు

- డాక్టర్ ఉమారెడ్డి

టేకుమట్ల: అపరాల సాగుతో రైతులకు అధిక ఆదాయం కలుగుతుందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వరంగల్ సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఉమారెడ్డి అన్నారు. అఖిల భారత సమన్వయ పరిశోధనా పథకం కంది, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వరంగల్ ఆధ్వర్యంలో మండలంలోని ఆరెపల్లిలోని కంది పంటలో క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమారెడ్డి మాట్లాడుతూ.. ఆపరాల సాగుకు కృషిచేస్తున్న రైతులకు అభినందనలు తెలిపారు. కంది, మినుము,పెసరు వంటి పంటల వల్ల భూసారం వృద్ధి చెందడంతో పాటు, ఆదాయాన్ని సైతం పెంపొందించుకోవచ్చునని అన్నారు. అనంతరం అపరాల విభాగం అధిపతి డాక్టర్ సంధ్య కిషోర్ మాట్లాడుతూ వరంగల్ నుంచి విడుదలైన ఆర్‌జీఈ-97, డబ్ల్యూర్‌జీఈ-121, డబ్ల్యూర్‌జీ-255 కంది విత్తనాలు అధిక దిగుబడినిస్తున్నాయన్నారు. కావున కంది పంటలో మేలైన యాజమాన్య పద్ధతులను పాటిస్తూ రైతులు అధిక ఆదాయాన్ని పొందాలని సూచించారు. ఎఫ్‌ఎల్‌డీ ఇన్‌చార్జ్, శాస్త్రవేత్త డాక్టర్ మధు, డాక్టర్ వీరన్న, ప్లాంట్ ఫాథాలజీ డాక్టర్ పద్మజ, రైతులు దూడం రవి, సుదర్శన్‌రెడ్డి, సండేసరి నర్సింగరావు, హరీశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత



బహుమతులు అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

కాళేశ్వరం: మండల కేంద్రంలో కాటారం సబ్ డివిజన్ ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో మహదేవపూర్‌కు చెందిన రైసింగ్ స్టార్ పాఠశాల విద్యార్థులు సబ్ జూనియర్ కబడ్డీలో మొదటి స్థానంలో నిలిచారు. మంగళవారం కాటారంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.

వంటావార్పు చేసి నిరసన



వంటావార్పు చేస్తున్న కార్మికులు

చిట్యాల: మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీ కార్మికుల సమ్మె మంగళవారం నాటికి 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా హమాలీ కార్మికుల సంఘం అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ.. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని కోరారు. అనంతరం వంటావార్పు చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు సమ్మయ్య, నాగరాజు, నరసయ్య, కుమార్, మధు, శ్రీనివాస్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కాటన్ మిల్లర్లపై చర్య తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజయ్య

చిట్యాల: మండల కేంద్రంలో ఉన్న కాటన్ మిల్లర్లు దళారీ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని రైతులకు అన్యాయం చేస్తున్న మిల్లర్లపై చర్య తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల వారిగా దళారీ వ్యవస్థ ఏర్పాటు చేసుకుని తక్కువ రేటుకు కొనుగోలు చేసి రైతులను నట్టేటముంచుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేనుకుంట్ల మహేష్ మాదిగ, పుల్ల సతీష్ మాదిగ, హరీష్ మాదిగ, రాజబాబు మాదిగ, రాకేష్ మాదిగ, ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజయ్య

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

రేగొండ: ప్రియాంకగాంధీపై బీజేపీ నేత రమేశ్ బిధూరి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఉమ్మడి రేగొండ మండల యూత్ అధ్యక్షుడు కోయిల క్రాంతి డిమాండ్ చేశారు. రమేశ్ బిధూరి వ్యాఖ్యలు యావత్ మహిళా లోకానికే అవమానకరంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనను వెంటనే బీజేపీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

చైనామాంజా విక్రయిస్తే చర్యలు

- ఎస్సై గోగికారి ప్రసాద్



షాపులో తనిఖీ చేస్తున్న పోలీసులు

టేకుమట్ల: పతంగులు ఎగుర వేసేందుకు సాధారణ దారాలనే వ్యాపారులు విక్రయించాలని, చైనా మాంజా విక్రయిస్తే జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తామని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లోని వ్యాపార సముదాయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాంజా అత్యంత ప్రమాదకరమని, వాహనదారులు ప్రయాణించే సమయంలో ఎదురుగా వస్తే చర్మం తెగిపోయి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. మనుషులకే కాకుండా పక్షులకు సైతం ప్రాణాంతకమన్నారు. ఎవరైనా మాంజాను విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట కానిస్టేబుళ్లు మహేందర్, నాగరాజు, హరికృష్ణ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

కాటారం: ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, ఎంఈఓ సంజీవ్‌రెడ్డి అన్నారు. మహాముత్తారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఉపాధ్యాయ సంఘ నాయకులతో కలిసి డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి, పాఠశాలలను నిలబెట్టుకోవడానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఐక్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రకాశ్, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి, మండల అధ్యక్షుడు జాటోత్ రామ్‌సింగ్, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, హట్కర్ దేవ్‌సింగ్, రత్నకుమారి, మల్లేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా రోడ్డు మరమ్మతు పనులు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వెంకటాపురం(కె): మండలకేంద్రం నుంచి ఎదిర వరకు చేపట్టిన ఆర్‌అండ్‌బీ రోడ్డు మరమ్మతు పనులు అసంపూర్తిగా ఉన్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఆయన మాట్లాడుతూ.. ఆర్‌అండ్‌బీ రోడ్డు మరమ్మతుల కోసం గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించ నేటి వరకు పనులు పూర్తి కాలేదన్నారు. రెండు సంవత్సరాల నుంచి రోడ్డు పనులు పూర్తికాకపోవటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటి రాంబాబు, సరస్వతి, అశోక్, శైలజ, శిరీష, అర్జున్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

వాజేడు: వాజేడు, పూసురు గ్రామల మధ్య ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలకు హక్కు పత్రాలను ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దామోదర్ డిమాండ్ చేశారు. మంగళవారం గుడిసెల ప్రదేశంలో సంఘం మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సర కాలంగా గిరిజన, దళిత, బలహీన వర్గాల ప్రజలు గుడిసెలను వేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మొగుళ్లపల్లి: పాఠశాలలో వసతులు వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



భూపాలపల్లి రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.

ఎంజేపీ స్కూల్ తనిఖీ

మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా నీటి సమస్య ఉందని విద్యార్థులు తెలుపగా, మిషన్ భగీరథ డీఈఈ సంధ్యకు ఫోన్ చేసి నీటిని రెగ్యులర్‌గా ఇచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ హుస్సేన్, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రఫీ, కాంగ్రెస్ నాయకులు తక్కళ్లపెల్లి రాజు, లింగరావు, ఎర్రబెల్లి పున్నం చందర్‌రావు, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు.

టేకుమట్ల: విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను ఎమ్మెల్యే అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సంగి రవికుమార్, శాస్త్రాల కిరణ్, వైనాల రవీందర్, నాంపెల్లి వీరేశం, మాదం కొమురయ్య, కత్తి సంపత్, కొయ్యల చిరంజీవి, వంగ నరేష్, కొలుగూరి అనిల్, కోరె చందు, సోరుపాక సదన్న, మద్దెల కుమార్ పాల్గొన్నారు.

ఎరుకల కులస్తులకు అండగా ఉంటాం..

భూపాలపల్లి రూరల్: ఎరుకల కులస్తులకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. జిల్లా కేంద్రంలో జిల్లా ఆదివాసీ ఎరుకల ఆత్మగౌరవ సభను సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి సుభాష్, ఉపాధ్యక్షుడు దుగ్యాల రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఎరుకల జాతి అభివృద్ధికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని తెలిపారు. ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, బీజేపీ నాయకులు చల్ల నారాయణరెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, చల్లా రేణుక, కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

చిట్యాల: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణంలో ఏబీవీపీ చిట్యాల యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఐదు మండలాల జోనల్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవిసత్యం, నాయకులు మధువంశీకృష్ణ, కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, లక్ష్మన్, శ్రీనివాస్, రాయకోంరు, క్రీడా కమిటీ సభ్యులు వెల్పుల రాజ్ కుమార్, అభిజ్ఞవ్, అధికారులు రాజు, డాక్టర్ మౌనిక పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మల్హర్: మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన వీరమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ అధ్యక్షుడు తాజో ద్దిన్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు అయూబ్ ఖాన్, మాజీ సర్పంచ్ శనిగరం రమేశ్ ఉన్నారు.